# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 22 జనవరి, 2026 | పేజీలు : 06


# ధీరత్వ దైవత్వమే..సమ్మక్క-సారలమ్మలు



**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామంలోని సమ్మక్కసారలమ్మ మినీ జాతర సందర్భంగా పూజారుల ఇంటి వద్ద నుండి సమ్మక్కసారలమ్మ గద్దెల వద్దకు ఆ తల్లుల ప్రతిరూపలైన పసుపు,కుంకుమ( కుంకుమ భరణిని) డప్పు చప్పుళ్లతో ఆనందోత్సాహాల నడుమ ప్రజలు ఘనంగా తీసుకెళ్లారు.సమ్మక్కసారలమ్మ జాతరలో పసుపు,కుంకుమలు కేవలం పూజాద్రవ్యాలు మాత్రమే కాదు,అవి అమ్మవారి దివ్యశక్తికి,భక్తుల నమ్మకానికి చిహ్నాలు.ఈ పసుపు కుంకుమలను స్వీకరించడం ద్వారా కోరికలు నెరవేరుతాయని,సంతానం కలుగుతుందని,ఆరోగ్య సమస్యలు తిరుతాయని భక్తుల నమ్మకం. గ్రామంలోని పూజారుల ఇంటి వద్ద నుంచి తల్లుల గద్దెల వద్దకు తీసుకువెళ్లే పసుపు,కుంకుమ మహోత్సవ తల్లుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి,జాతర కమిటీ చైర్మన్ మండ ధనుంజయ్,మామిండ్ల రమేష్,బైరపాక భద్రయ్య,రాజు,పాలక వర్గం,పూజారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చింతలగట్టు మేడారంలో ఘనంగా మండ మెలిగే పండుగ





**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల పరిధిలోని వట్టివాగు చింతలగట్టు మేడారంలో సమ్మక్కసారక్క మహాజాతరకు ఒక వారం ముందుగా నిర్మహించే సంప్రదాయ మండ మెలిగే పండుగా కార్యక్రమంల బుధవారం దివాసి సాంప్రదాయ భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.ఈకార్యక్రమాన్ని పూజారులు పూర్తిగా ఆదివాసి సాంప్రదాయ పద్ధతిలో పూర్వీకుల ఆచారాలకు అనుగుణంగా నిర్మహించారు,అటవీ ప్రాంతంలో వాగు తీరంలో ప్రత్యేక పూజులు నైవేద్యాలు సమర్పిస్తూ సమ్మక్క సారక్కలను ఆహాన్వినించే విధంగా మండ మెలిగే పండుగా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కోనసాగుతోంది.మహబూబాబాద్ జిల్లా లోని గూడూరు మండలంలో దామరవంచ మచ్చర్ల శివారు జరిగే జాతర ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మీని జాతర పెద్ద మేడారం తరువాత రెండో వ జాతర గుర్తింపు పోందింది.ఈమహాజితర ప్రారంభానికి సంకేతంగా నిర్వహించే మండ మెలిగే పండుగ ఆదివాసీ సమాజంలో సాంప్రదాయిక విలువలను ప్రతిబింబిస్తుంది. ఈపండుగ గ్రామాన్ని పవిత్ర జాతరకు సిద్ధపరచడమే కాకుండా వన దేవతలైన సమ్మక్క సారలమ్మలను ఆహ్వానించే పవిత్రమైన ఆచారంగా కోన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది ఈ ఉత్సవం గ్రామాన్ని పవిత్రత్వంతో నిందేవతల ఆగమనానికి మార్గం సుగమం చేస్తుంది.ఆదివాసీలు ఈపండుగను జాతర అరంభానికి ఈదివాసీలు సంకేతంగా భావిస్తారు. ఇది కేవలం ఆచారమే కాకుండా సమాజంలో ఇక్యత భక్తి ప్రకృతి సమతుల్యతను ప్రోత్సహించే పవిత్ర కార్యక్రమంగా భావిస్తారు. ఉదయాన్నే ఆలయ పూజారులు వేవాలయాలను శుద్ధి చేశారు.పసుపు కుంకుమలతొ ఆందమైన ముగ్గలు వేసి డోలు సంగీత మధ్య గ్రామ వాసులు ఉత్యాహంగా పాల్గోన్నారు.అడవినుండి కలప కొమ్మలు గడ్డి మామిడి తోరణాలతో జాతర వాతావరణం ఎలాంటి ఆటంకాలు జరగకుండా పూజాలు చేస్తారు.అష్టదిక్కుల్లో దిష్ట తోరణాలు ఏర్పాటు చేశారు.మండ మెలిగే కార్యక్రమంతో సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన ఆధ్యాత్మిక వాతావరణం చింతలగట్టు మేడారం పరిసర ప్రాంతాల్లో ఉట్టిపడింది. ఈకార్యక్రమానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గోన్నారు. డోలు గుస్సడి నృత్యాలు సంప్రదాయ వాయిద్యాలతో కార్యక్రమం మరింత ఆకర్షిణియంగా సాగింది.ఈ మండ మెలిగే కార్యక్రమం ద్వారాజారకు సంబందించిన ఏర్పాట్లుకు ఆధ్యాత్మికంగా శ్రీకారం చుట్టినట్టుగా పూజారులు తెలిపారు. జాతర సమయం సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల్లో భక్తి భావం మరింత పెరుగుతోందని ఆలయ ప్రధాన పూజారి దారం సిద్దు తెలిపారు.ఈకార్యక్రమంలో జాతర కమిటి సభ్యులు కారం లక్ష్మీ య్య తాటి సుధాకర్ ఈసం సహావేవులు వాసం రమేష్ కొర్సు గోవర్ధన్ దారం నరేష్ భద్రయ్య దారం సాంబరాజ్ పోతయ్య బుచ్చమ్మ భద్రమ్మ తదితరలు పాల్గోన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ

## అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** 26 న జరిగే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరగనున్న గణతంత్ర దినో త్సవ వేడుకలకు మైదానం పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహ్వానితులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించే విధంగా సింగరేణి, విద్యా, డిఆర్‌డిఓ, గృహ నిర్మాణ, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, వైద్య శాఖల అధికారులు స్టాళ్ల






ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ప్రతిబింబించే ప్రసంగ పాఠాన్ని సిద్ధం చేయాలని డిపిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ. పనిముట్లు రైతన్నకు వరం

## డ్రా పద్ధతి ద్వారా లబ్ధిదారుల ఎంపిక

**ప్రజాపక్షం/పాపన్నపేట:**రాయితీపై 2025–26వ ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ పరికరాలను అందించడానికి దరఖాస్తులు స్వీకరించి డ్రా పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినట్టు, రాయితీ పరికరాలు రైతులకు ఎంతో మేలు చేకూరుస్తాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రాజు పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పరికరాలకు దరఖాస్తు చేసుకున్న రైతుల సమక్షంలో ఎంపీడీవో విష్ణువర్ధన్, తహసిల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో డ్రా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వ్యవసాయంలో అన్నదాతలు యాంత్రికరణ పద్ధతుల వైపు మొగ్గు చూపుతున్నార న్నారు. వారికి వ్యవసాయ యంత్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ క్రమంలో కేంద్ర సర్కారు స్మామ్ (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్) పథకం అమలుకు శ్రీకారం చుట్టి యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ రైతులకు అవసరమయ్యే పరికరాలను రాయితీపై అందిస్తోందని పేర్కొన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి మండలానికి మొత్తం 206 వివిధ రకాల పరికరాలు అందించిందన్నారు. అందుకు రూ. 17.30 లక్షలు కేటాయించింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అభిలాష్, నాగరాజు, దరఖాస్తుదారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వార్డుల్లో స్థానిక నాయకులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ప్రజాపక్షం/సంగారెడ్డి: సంగారెడ్డి మున్సిపాలిటీలో 31.70 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఆమె కొబ్బరి కాయ కొట్టి లాంచనంగా శంకుస్థాపన చేశారు. రూ. 31.70 కోట్ల హెచ్ఎండిఏ, యుఐడిఎఫ్ నిధులతో సంగారెడ్డి మున్సిపాలిటీలో పలు వార్డుల్లో సీసీ రోడ్లు ,డ్రైన్ లతో పాటు 3 కోట్ల రూపాయల తో రాజీవ్ పార్క్ సుందరీకరణ , 2 కోట్లతో రాజంపేట నుండి ఈద్గా వరకు పిల్లర్ బెడ్ రోడ్డు నిర్మాణానికి బుధవారం రోజు శంఖుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగుల రవి, అశోక్‌రెడ్డి, కూన సంతోష్ షఫీ హసీజ్, కిరణ్ గౌడ్, మహేష్, శ్రీకాంత్‌గౌడ్, ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నివారణపై ఎస్ఐ విలేకరుల సమావేశం




ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల వ్యాప్తంగా గత సంవత్సరం ప్రమాదాల నివారణలో భాగంగా మొత్తం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 451, epetty cases 54 మరియు ఈ చలాన్ 8740 కేసులు విధించినది. ఈ సంవత్సరం జనవరి నెలలో రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా Arrive and Alive అనే ప్రోగ్రాం కంపెయిన్ లో భాగంగా వివిధ గ్రామాల నందు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కావున ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని నిజాంపేట పోలీస్ శాఖ తరపున నిజాంపేట్ యస్ ఐ రాజేష్ తెలిపినారు.

## గజ్వేల్ మున్సిపల్ కమిషనర్‌గా గోపాల్



ప్రజాపక్షం/గజ్వేల్:గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ గా వెంకట గోపాల్ నియమితులయ్యారు. జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న ఆయనను ఎన్నికల బదిలీలో భాగంగా ప్రభుత్వం బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన గజ్వేల్ మున్సిపల్ మిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## డిజిటల్ ప్యానెల్స్ టీవీ ప్రారంభించిన ఎంపిడిఒ



ప్రజాపక్షం/అల్లాదుర్గం:ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం డిజిటల్ ప్యానెల్స్ టీవీ తరగతులను ఎంపిడివో వేద ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా ద్వారానే సమాజంలో గౌరవము పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ తరగతుల ను నిర్వహించడం విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం కొరకు నిరంతరం మనస్ఫూర్తిగా ప్రయత్నం చేయాలని సూచించారు. రాబోయే పోటీ పరీక్షల గురించి ప్రత్యేక తరగతులు అందించడానికి నేను విద్యార్థుల కోసం సిద్ధంగా ఉంటానని భవిష్యత్తులో మీకు తోడుగా నేనుంటాను మీరు బాగా చదువు నేర్చుకోవాలని విద్యార్థులకుఎంపిడివో సూచించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ తుకారాం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 6.45 లక్షల విలువగల డిజిటల్ ప్యానల్స్ ను ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కు అందించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని ఉచితంగా నేర్చుకునే అవకాశం కలుగుతుందని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, ల ద్వారా ఆన్లైన్ తరగతులను నీట్, జేఈఈ మెయిన్స్, క్లాట్, వంటి ఇతర పోటీ పరీక్షల కొరకు విద్యార్థులను సంసిద్ధం చేసే అవకాశం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కోసం కళాశాల అధ్యాపక బృందం ఎల్లప్పుడు ముందుంటుందని విద్యార్థులకు ప్రిన్సిపల్ తుకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ సి.నరసింహ రెడ్డి, అధ్యాపకులు శ్యామ్ రావు, రవి కుమార్, రవీందర్, శివకుమార్, దత్తు, శంకర్, స్రవంతి, ప్రవీణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో చంద్రబాబు పాలన నడుస్తుంది..



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:తెలంగాణలో చంద్రబాబు పాలన నడుస్తుందని హరీష్ రావుపై ఎన్ని కుట్రలు పన్నిన కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారని బీఆర్ఎస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి అన్నారు.బుధవారం సిద్దిపేట ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల తోకలేని ప్రశ్నలతో ప్రశ్నించే గొంతుకను ఆపలేరని గతంలో సుప్రీం కోర్టు మొట్టి కాయాలు వేసిన ఇంకా బుద్ది రాలేదని అన్నారు.పెట్టుబడుల కోసం దావోస్‌కి వెళ్ళిన ముఖ్యమంత్రి ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ఎంత పెట్టుబడి తీసుకొచ్చారని ప్రశ్నించారు.హరీష్ రావుపై విచారణ పేరుతో వేధిస్తున్నారని మండిపడ్డారు.మీరు ఎన్ని కుట్రలు చేసిన బయటపడేది లేదని అన్నారు.సంక్రాంతి పండుగ ఆంధ్ర వాళ్ళకు ఉచిత టోల్గేట్ ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజలకు బస్ టికెట్‌ను పెంచిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవక పోతే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరికలు



ప్రజాపక్షం/పటాన్‌చెరు: ఇస్నాపూర్ మున్సిపాలిట బీఆర్ఎస్ నాయకులు తాజా ,మాజీ సభ్యులు నారాయణదాస్ సంపత్ గడ్డం శ్రీశైలం ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్ చేతుల్లో అధికారికంగా కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. అదే విధంగా వెంకట్ నాయక్, రఘువేందర్, కంజర్ల సాయి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో అడుగుపెట్టారు. వీరితో పాటు పలువురు స్థానిక నాయకులు ,కార్యకర్తలు ,కలిపి సుమారు 50 మంది నుంచి 80 మంది వరకు కాంగ్రెస్ లో చేరడం విశేషం . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ అభివృద్ధి ప్రజాసేవ, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు కాంగ్రెస్ పాత్ర కీలకమని ఆ సిద్ధాంతాల ప్రభావంతోనే పార్టీ చేరుతున్నామని తెలిపారు. ఈ చేరికలతో ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలపడుతుందని రానున్న రోజుల్లో మరింత ప్రజా మద్దతుతో ముందుకు సాగుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి

ప్రజాపక్షం/కొడిపల్లి:మండల కేంద్రమైన కౌడిపల్లిలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు రిటైర్డ్ ఎస్సై, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టయ్య, రిటైర్డ్ ఫార్మసిస్ట్ పురుషోత్తం, జిల్లా పద్మశాలి సంఘం యువత ఉపాధ్యక్షుడు తిరుమలేష్, నాయకుల పోల నవీన్, సంగం నాయకులు దుర్గయ్య, భీమేష్, శ్రీనివాస్, వెంకటేశం, శ్యాంకుమార్, రవి, శ్రీనివాస్, కృష్ణ, ఆంజనేయులు, వీరేష్, నరేందర్, పురుషోత్తం తదితరు పాల్గొన్నారు.

**శివ్వంపేట:** పద్మశాలీల ఆరాధ్య దైవమైన శ్రీమార్కొండయ జయంతి వేడుకలు మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన శివ్వంపేట శ్రీకొదండ రామాలయం వద్ద జరిగిన వేడుకలలో మార్కొండయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలీ సంఘం మండల అధ్యక్షులు బొద్దు భిక్షపతి మాట్లాడుతూ భక్త మార్కొండయ స్ఫూర్తితో పద్మశాలీ కులస్థలంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు బొడ్డు రాజలింగం, శేరిపల్లి రాములు, బొద్దు నర్సింలు, భీమనపల్లి మురళి, శేరిపల్లి నర్సింలు, సంతోష్ తదితరులు ఉన్నారు.

**నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి మార్కండేయ మహర్షి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజించుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఇదే స్ఫూర్తితో మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్, వార్డు సభ్యులు సామల సవిత మహేష్, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు ప్రకాశం, అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, కోశాధికారి నరేష్, సంఘ సభ్యులు రమేష్, శివ ప్రసాద్, నారాయణ, లక్ష్మీనారాయణ, నాగరాజు, గుండు శ్రీకాంత్, గుజ్జు నవీన్, యాదగిరి, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 25వేల ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట పట్టణంలోని ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్‌కు చెందిన సభ్యుడు రమేష్‌గౌడ్ మూడు రోజుల క్రితం మృతి చెందగా,ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి మేమున్నామని మనోధైర్యాన్ని కల్పించి 25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్‌రెడ్డి,బొమ్మల యాదగిరి, పల్లె బాస్కర్‌గౌడ్, బుర్ర చంద్రంగౌడ్, ఆంజనేయులు గౌడ్, లక్ష్మి నారాయణ, జయపాల్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు, ఓటములు సహజమే..

ప్రజాపక్షం/శివ్వంపేట: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం కలుగుతుందని పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొంతాన్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా కొంతాన్‌పల్లి క్లస్టర్ పరిధిలోని గ్రామాల క్రీడా పోటీలను సర్వీస్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. గ్రామీణ యువత క్రీడల ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం కొంతాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సర్పంచ్ చింతల విజయవెంకటరాంరెడ్డితో పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లారం కుమార్, గొల్ల యాదగిరి, వడ్ల లక్ష్మణ్, చాకలి శ్రీనివాస్, జంగం భూమలింగం, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## సిఎం కప్ క్రీడలు ప్రారంభం

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం గ్రామ సర్పంచ్ చల్మేటి నరేందర్ అధ్యక్షతన సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాహసిల్దార్ శ్రీనివాస్,ఎంపిడివో రాజిరెడ్డి,హాజరై క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కప్ 2025 సంబంధించి క్లస్టర్ లెవెల్ క్రీడ పోటీలను బచ్చు రాజు పల్లి, నస్కల్, రాంపూర్, ఖాసీంపూర్ తండా, నగరం, జడ్చెరువు తాండ గ్రామాలకు సంబంధించి కబడ్డీ, కోకో, వాలీబాల్, పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి, సర్పంచ్ బాబు నాయక్, ప్రధానోపాధ్యాయులు మాధురి దేవి, మహేందర్, ఉప సర్పంచ్ గేరిగంటి బాబు, వార్డు సభ్యులు లక్ష్మణ్, ప్రశాంత్, తాడెం లత, నజీమా, లీడర్ ఎల్లం, కార్యదర్శులు నర్సింలు, హరిఫ్ హుస్సేన్, రాము, చంద్రహాస్, యాదవ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మృత్యువును జయించిన మార్కండేయ మహర్షి



ప్రజాపక్షం/గజ్వేల్:మృత్యువును జయించిన మార్కండేయుడి బోధనలు అనుసరణీయం కాగా, ఆధ్యాత్మిక ప్రపంచ నిర్మాణంలో ఆ మహర్షి ముందున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని మార్కండేయ క్షేత్రంలో జయంతి పురస్కరించుకొని పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు. పద్మశాలి సమాజానికి మార్కండేయుడు ఆరాధ్య దైవం కాగా, ప్రతి ఒక్కరూ ఆయనను పూజించి ఆధ్యాత్మిక భావన పెంపొందించుకొని మానసిక ప్రశాంతతను పొందాలని తెలిపారు. చిన్న వయసులోనే పరమేశ్వరుని అనుగ్రహంతో సృష్టి చక్రంలో జీవించే చిరంజీవిగా నిలిచినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా శివలింగాన్ని ఆశ్రయించి యముడిని ఎదిరించిన మార్కండేయ మహర్షి ఆధ్యాత్మిక సంపన్నుడని వివరించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ అర్చకులు సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మెరుపు గుట్ట,333 సర్వే నంబర్‌లోని భూములను కాపాడాలని తీర్మానం...

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** గ్రామంలోని పేదలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికే మొదటి ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తానని, గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మిట్టపల్లి గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం మొదటి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో వార్డు మెంబర్‌లు, ప్రజలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని, గ్రామానికి వచ్చే రోడ్ల వెంబడి ముళ్ల చెట్లు, కోనోకార్పస్ చెట్లను తొలగించాలని,రోడ్లు, మురికి కాలువలను బాగు చేయాలని, ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రైడే



పాటించాలని గ్రామ సభలో తీర్మానించారు. ప్రధానంగా మెరుపు గుట్ట,దార గుట్టల నుండి తరలించిన మట్టి గురించి తహసీల్దార్,ఆర్‌డిఒకు ఫిర్యాదు చేయాలని, గ్రామంలోని ప్రభుత్వ సర్వే నంబర్333,మరియు ఇతర సర్వే నంబర్‌లలో జిఒ నంబర్ 58,59లలో కేటాయించబడిన ప్లాట్ల వివరాలు తహసీల్దార్ నుండి సేకరించాలని,ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని తీర్మానించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఆయాల నియామకం, స్వంత భవన నిర్మాణాలు చేపట్టాలని, అసంపూర్తిగా ఉన్న హెల్త్ సెంటర్ భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సురభి మెడికల్ ఆసుపత్రి సేవలను గ్రామస్తులకు అందుబాటులోకి తీసురావాలని తీర్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్,అధికారులు మాట్లాడుతూ ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం పేరు,విధి విధానాలు మార్చవద్దని గ్రామసభలో తీర్మానించారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి విజయ్,ఉపసర్పంచ్ వాణి కిషన్,వార్డు మెంబర్‌లు,ఆయా శాఖల అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దూడపై దాడితో రైతులు భయాందోళన

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోని అనంతసాగర్‌లో గ్రామంలో దూడ అడవి జంతువుల దాడితో రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన యాదగిరి అనే రైతు వ్యవసాయ పోలం వద్ద కట్టేసి ఉన్న దూడపై దాడి చేసి చంపినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇటీవల మండలంలోని తిగుల్, వెంకటాపూర్(బిజి) గ్రామంలో పెద్ద పులి సంచరించినట్లుగా పాద ముద్రలు గుర్తించగా బుధవారం అనంతసాగర్ గ్రామ సమీపంలో పులి పాదముద్రలు కన్పించటంతో పాటు దూడపై దాడి జరగటం అనుమానాస్పదంగా మారడంతో గ్రామస్థులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ సమాచారం అందుకున్న గజ్వేల్ రేంజ్ అటవీ శాఖ అధికారి వినాయక సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. దూడపై దాడి అడవి జంతువుల లేక ఊర కుక్కల అనేది పరిశీలిస్తున్నామని , అదే విధంగా గ్రామంలో సీసీ కెమోరాలను అమర్చి నిఘా పెంచినట్లు పేర్కొన్నారు. గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నందిగామలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/నిజాంపేట:**నిజాంపేట మండల పరిధిలోనినందిగామ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న ఆధ్వర్యంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన బాల కార్మికుల నిర్మూలన చిన్న పిల్లల మీద జరుగుతున్న అఘాహిత్యాలు గ్రామంలో నిర్మూలనే ముఖ్య లక్షంగా 20 మంది తో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్ రామలక్ష్మి, ఉప సర్పంచ్ ఎడ్ల అంజిరెడ్డి కార్యదర్శి యాదాలక్ష్మి ఆకుల రమేష్, వార్డు సభ్యులు గెల్లు రాజు, గెల్లు మౌనిక, రాజశేఖర్, దాసరి సుజాత ఏలీయా,సిద్దిపేట మమత శ్రీశైలం,బొజ్జ సురేష్ బంజే భాస్కర్, అంబటి మౌనిక మహేష్, లద్ద స్వామి వానరసి ఇస్తారి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే..మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఇమాంపురం యాదగిరి గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని,అది అమలు చేసిన తర్వాతే మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని యాదగిరి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల ముందు బిసిలకు 42 రిజర్వేషన్



ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించడం నమ్మకద్రోహానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. బిసిలకు న్యాయం చేయకుండా ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. బిసిలు రాష్ట్ర జనాభాలో కీలక భాగమని, వారికి రాజకీయంగా సామాజికంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని యాదగిరి గౌడ్ అన్నారు.బిసి రిజర్వేషన్ అంశాన్ని పక్కన పెట్టి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నిస్తే తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## మైనర్లు వాహనాలు నడిపిస్తే పేరెంట్స్‌పై కేసు నమోదు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మైనర్లు వాహనాలు నడిపిస్తే పిల్లలతో పాటు తండ్రులు మీద కూడా కేసు నమోదు అవుతుందని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా ఆరవ రోజు ఎస్పీ ఆదేశాల మేరకు మీడియా మిత్రులతో కలిసి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అ లివ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ . మైనర్లు. డ్రైవింగ్, ఓవర్ టర్నింగ్ పాయింట్ వద్ద క్రాసింగ్ లు చేయడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగావ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చున్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్లో నడపకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తుకారం, పోలీసులు వెంకటేశం, యాదగిరి, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాపక్షం' 2026 నూతన క్యాలండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం / పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ లో నూతన సంవత్సరం 2026క్యాలెండర్‌ను గడ్డం బాలమణి శ్రీశైలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తలను ఖచ్చితంగా ,నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లే పత్రిక ప్రజాపక్షం అని కొనియాడారు. ప్రజల నిత్య జీవితానికి సంబంధించిన సమస్యలను నేరుగా తీసుకొని వాటిని సమర్థవంతంగా పత్రిక రూపంలో వెలుగులోకి తీసుకురావడంలో ప్రజాపక్షం దిన పత్రిక ముందుందని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలిచే ఏకైక పత్రిక నిలిచిందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో అన్యాయాలు ,అక్రమాలు ,అవినీతి, అంశాలపై నిర్భయంగా కథనాలు ప్రచురిస్తూ ప్రజా సమస్య విలువలను కాపాడుతుందని కొనియాడారు. సమస్యల ప్రజల



గొంతుకగా మారిన ప్రజాపక్షం పత్రిక పాలకులు, ప్రజల మధ్య వారిధిగా పనిచేస్తుందన్నారు. ప్రజాహితమే లక్ష్యంగా పత్రికేయతను కొనసాగిస్తూ ప్రజా పక్షం పత్రిక మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్‌డే పరేడ్ క్యాంపుకు తార ఎన్‌సిసి విద్యార్థులు

**ప్రజాపక్షం / సంగారెడ్డి :** కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ రిపబ్లిక్ పరేడ్ ఎన్‌సిసి తరుపున తృతీయ సంవత్సర విద్యార్థి బి.చరణ్ రాజ్ ఎంపిక కావడం జరిగిందని అదేవిధంగా నలుగురు ఎన్‌సిసి క్యాడెట్లు రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ఎంపికై అందులో పాల్గొంటున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఢిల్లీలో జాతీయ స్థాయిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ కు ఎన్‌సిసి క్యారెట్ బి.చరణ్ రాజు బి.బి.ఎ తృతీయ ఎంపికై డిసెంబర్ 26 వ తేది నుంచి నుండి జనవరి 24వ తేది వరకు ప్రాక్టీస్ చేయడమే కాకుండా జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొంటున్నారని ,తమ కళశాల విద్యార్థిని జాతీయస్థాయి రిపబ్లిక్ పరేడ్‌కు ఎంపిక చేసినందుకు ఎన్‌సిసి టెంటాలియన్ కమాండర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా హైదరాబాదులో రాష్ట్ర స్థాయిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు తార కళాశాలకు చెందిన నలుగురు ఎన్‌సిసి క్యాడెట్లు కె. వైశాలి ఎన్ ధశరథ్, నీ రుక్మిణీ, ఏ రాజశ్వేరి ఎంపిక కావడమే కాకుండ రాష్ట్ర స్థాయిలో జనవరి 26 న జరిగే రాష్ట్ర రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం ఎన్‌సిసి ఆధ్వర్యంలో ఒక ఎన్‌సిసి క్యాడెట్ జాతీయ స్థాయి రిపబ్లిక్ పరేడ్‌కు నలుగురు ఎన్‌సిసి క్యాడెట్లు ,రాష్ట్ర స్థాయి రిపబ్లిక్ డే పరేడుకు తమకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎన్‌సిసి కమాండెంట్ కు కళాశాల ప్రిన్సిపాల్, ఆధ్యాపక బృందము ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. తమ ఎన్‌సిసి క్యాడెట్లు ,రాష్ట్ర జాతీయ స్థాయిలలో ప్రత్యేక గుర్తింపు పొందడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## శ్రీపంచమి (వసంత పంచమి) ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**సంగారెడ్డి పట్టణంలోని సరస్వతి నగర్ (డ్రైవర్స్ కాలనీ) లో గల శ్రీవిద్యా సరస్వతి మాత దేవాలయంలో శుక్రవారం తేది 23012026 నాడు జరిగే వసంత పంచమి రోజున జరిగే కార్యక్రమాల ఆహ్వాన పత్రికను ఆయల కమిటీ సభ్యులు కోడిదే లింగమ్మ యాదగిరి లు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా అర్చకులు మీనా నాథ్ శర్మ కమిటీ సభ్యులు ,శ్రీదర్ మహేంద్ర మాట్లాడుతూ శ్రీపంచమి (వసంత పంచమి) గా ప్రఖ్యాతి చెందిన ఈ రోజు అమ్మవారికి ఉదయం ఐదు గంటల నుండి శ్రీశుక్త దేవి సూక్త సరస్వతి సూక్తములచే అమ్మవారికి కుంభాభిషేకం పంచ సూక్తములచే పంచామృతాభిషేకం ,ఉదయం ఆరు గంటలకు అలంకరణ ,మంగళ హారతి, మంత్రపుష్పములు ,ఉదయం ఏడు గంటల నుండి తొమ్మిది వరకు కుంకుమార్చనలు ,ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం వరకు అక్షరాభ్యాసములు, సాయంత్రం ఆరు గంటలకు ప్రదోష పూజ ,మంగళహారతులు , తీర్థ ప్రసాదాలు వితరణ చేయబడునని ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని భక్తులను సంగారెడ్డి పరిసరాల ప్రజలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాధ బాయి,, తాండ్ర రాజు ,సునీల్ కుమార్, సుమన్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో.... మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం

### బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై దర్యాప్తు జరపాలి

### జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి

**ప్రజాపక్షం/గజ్వేల్:**రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలిపారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను వేధించిన ప్రతి ఒక్కరికీ తగిన బుద్ధి చెప్తామని, అలాగే ఇందుకు సహకరించిన నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీలను సంఘటితం చేసి వారికి జరుగుతున్న అన్యాయంపై చైతన్యం చేస్తామని అన్నారు. చీకటి ఒప్పందాలతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్, బిజెపి బిఆర్ఎస్ పార్టీలను కనుమరుగు చేయడమే తమ లక్ష్యం కాగా, త్వరలోనే పార్టీ స్థాపనతో సత్తా చాటుతామని చెప్పారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు దీటుగా జాగృతి ఎదుగుతుండగా, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు జరపి అవినీతి సొమ్మును కక్కించాలని డిమాండ్ చేశారు. ప్రతి శాఖలో అవినీతి చోటు చేసుకోగా, ఒక్కొక్కటిగా బయటపడుతున్నప్పటికీ చీకటి ఒప్పందంతో బిఆర్ఎస్ నేతలను సీఎం రేవంత్ రెడ్డి కాపాడుతున్నట్లు ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి లక్షల కోట్లను దారి మళ్లించగా, ఆ డబ్బుతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. డిక్లరేషన్ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని వివరించారు.

## అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తాండ అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్ యందు బుధవారం రోజున సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాసింపూర్ తాండ సర్పంచ్ లౌడియ రామ చందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేటి పిల్లలను బడిలో చేర్పించాలి జీరో టు సిక్స్ ఇయర్స్ పిల్లలకు పౌష్టికి ఆహారం అందించాలి. బాలింతలకు పౌష్టికాహారం అందించి పుట్టబోయే పిల్లలకు ఆరోగ్యంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు సర్పంచి ఆధ్వర్యంలో పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుగులోత్ రమేష్, పంచాయతీ సెక్రెటరీ శ్రీ ప్రశాంత్ గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్, ఉపాధ్యాయులు వినోద్, అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి, సిసి రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చదువుతో సాధించలేనిది లేదు

రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** చదువుతో సాధించలేనిది లేదని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మధ్ద మధు అధ్యక్షతన నోవెలిక్స్ ఫార్మాస్యూటికల్స్ హైదరాబాద్,ఎన్ఆర్ఐ యూఎస్ఏ టీమ్ వారి ఆర్థిక సహాయంతోమహాదేవపూర్,బొమ్మాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన 650 మంది విద్యార్థులకు టీషర్ట్‌లు జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబుతో కలిసి పంపిణీ చేసారు.అనంతరం విద్యార్థులకు కుట్టుమిషన్ బూటీపార్లర్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతోందని



అన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘం డిటిఎఫ్‌ను అభినందించారు.అనంతరం జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాబు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు చదువును మించిన ఆయుధం ఈ ప్రపంచంలో లేదని అన్నారు.బాగా చదువుకుని ప్రతీ విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం సర్పంచ్ హసీనా బానో,దాత జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ శ్రద్ధగా చదువుకుని తమ లక్ష్యాలను సాధించాలనే పట్టుదల ఉన్న విద్యార్థులకు చేయూతనందించేందుకు చాలామంది ముందుకు వస్తారని అన్నారు.ఈ సందర్భంగా తమవంతుగా సహాయసహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి,తహసీల్దార్ రామారావు,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ డీటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి,జోనల్ బాధ్యుడు తిరుపతి రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వీరేశం,కాంపెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజి రెడ్డి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి,కళ్యాణి,తిరుపతి రెడ్డి,డిటిఎఫ్ మండల బాధ్యులు శ్రీకాంత్,రజిత,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్పుర్ ఖాన్,వార్డు సభ్యులు అన్సార్ ఖురేషి,నయామొద్దీన్,గడ్డం స్వామి,చంద్రశేఖర్,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్‌గడ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ ఎం.జె.ఎఫ్.మధుసూదన్ మనవడు అచంత్య పుట్టినరోజు, లయన్స్ క్లబ్ జఫర్‌గడ్ ట్రెజరర్ కోతి అశోక్ కుమార్తె తేజస్విల పుట్టిన రోజుని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ క్యాంపులో కంటి పరీక్షలు, డయాబెటిక్ పరీక్షలు, జనరల్ చెకప్ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జఫర్‌గడ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్, సెక్రటరీ యుగంధర్, లయన్స్ క్లబ్ సభ్యులు,శ్రావణ్‌కుమార్, శివప్రసాద్, రాజు, శ్రీధర్, గురురాజు, సోమేశ్వర్, వినయ్, సంతోష్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైకిళ్లు, బెంచీలు అందజేసిన మిడ్‌వెస్ట్ యాజమాన్యం

**ప్రజాపక్షం/కేసముద్రం :** కాట్రపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మూడు లక్షల రూపాయలతో డ్యూయల్ డెస్క్ బెంచీలు, సైకిళ్లను మిడ్‌వెస్ట్ యాజమాన్యం అందజేశారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలకు విరాళాలు విద్యార్థుల చదువుకు ఎంతో పనిచేస్తాయని, విద్యార్థుల కోసం మూడు లక్షల రూపాయలతో బెంచీలు, సైకిళ్లను అందించిన మిడ్‌వెస్ట్ గ్రానైట్స్ యాజమాన్యాన్ని గ్రామ సర్పంచ్ సూరయ్య, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడ్‌వెస్ట్ గ్రానైట్స్ జీఎం మూల విజయేందర్ రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గొంద్ల మల్లయ్య, హెచ్ఆర్ రామకృష్ణ, విజయపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2026 నూతన క్యాలెండర్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఎమ్మెల్యేకు పలు సమస్యలపై విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గౌడ కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కేంద్రంలో ఎదురవుతున్న పలు సమస్యలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వివరించారు. ముఖ్యంగా గౌడ కుల కమ్యూనిటీ అవసరాల కోసం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, అందుకు అవసరమైన భూమిని కేటాయించాలని కోరారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం కోసం తగిన స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ విజ్ఞప్తులపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుర్ర సునీత గౌడ్, వేముల సదానందం గౌడ్, బుర్ర రాజబాబు గౌడ్, చిర్ర రఘు గౌడ్, పెరుమాండ్ల కృష్ణమూర్తి గౌడ్, దాసరి చంద్రమౌళి గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, అంబటి దేవేందర్ గౌడ్, బాలవేణి రాంబాబు గౌడ్, ముక్కెర హేమంత్ గౌడ్, తడకా మహేష్ గౌడ్, గుర్రం రాజు గౌడ్, ధనుంజయ గౌడ్, నాగరాజు గౌడ్, ప్రతి శ్రీకాంత్ గౌడ్, దూలం సురేష్ గౌడ్, తోట సురేష్ గౌడ్, గాజర్ల ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, స్థానికులు అండగా నిలువాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లోని ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఎంఎల్‌టీ విద్యార్థులకు ఖమ్మంకు చెందిన కె.వి.రమణ మెమోరియల్ ఫౌండేషన్ చైర్ పర్సన్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆప్రాన్స్ పంపిణీ చేశారు. ఆప్రాన్లను సంస్థ చైర్మన్, హాస్టల్ వార్డెన్ మధురిమలతో కలిసి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దళిత, గిరిజన విద్యార్థుల విద్యకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తోందని, విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి వారికి నాణ్యమైన ఆహారం అందిస్తుందని తెలిపారు. పేద వర్గాల విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారిని ప్రయోజకులను చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లాలోతు రమేశ్, షెడ్యూల్ కులాల అభివృద్ధి విభాగం సిబ్బంది సదానందం, జీకె శ్రీనివాస్, సతీశ్, మహేశ్, కళాశాల డైరెక్టర్లు అశోక్, సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట

జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అవగాహనతోనే రోడ్డు ప్రమాదా లకు అడ్డుకట్ట వేయవచ్చనిజిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని అన్నారు. బుధవారం మంజూరు నగర్‌లోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2026 సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో 4వ స్థానంలో ఉన్నప్పటికీ,రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానంలో ఉండటం ఆందోళనకరమని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు గత 37 సంవత్సరాలుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని పేర్కొన్నారు. అందుకే నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మీ ద్వారా తల్లి దండ్రులకు కూడా రోడ్డు ప్రమా దాలపై అవగా హన కల్పించాలని



విద్యార్థులను సూచించారు. నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మోటారు సైకిళ్ల ద్వారానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకొని మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సక్రమంగా వెళ్లకపోవడం, అశ్రద్ధ, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో ధ్యాస లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపి ఆర్వో శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఏఎంవిఐలు శ్రీనివాస్, సుందర్ లాల్, ఉపాధ్యా యు లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో నర్సింహా సాగర్ గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన పున్నం వెంకన్న కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నర్సింహా సాగర్ గ్రామ కమిటీ సభ్యులు వారి స్వగృహంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు 6500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నర్సింహా సాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మాజీ పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, గౌని రమేష్, పొగు ఆదినారాయణ, రాస కొండ వెంకన్న, సంపత్ కూకట్ల, నరేష్ పాల్గొన్నారు.



## సీఆర్పీ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని సాగరం గ్రామానికి చెందిన సీఆర్పీ సాంబయ్య గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు. జఫర్‌గడ్ మండల ఇంచార్జీ ఎంఈవో రఘునందన్‌రెడ్డి చేతుల మీదుగా జఫర్‌గడ్ రఘునాథపల్లి మండలాల ఉపాధ్యాయుల సహకారంతో సేకరించిన రూ.53వేలను సాంబయ్య కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈకార్యక్రమంలో శ్రవణ్‌కుమార్, మహేందర్, ఎంఆర్పీ సిబ్బంది



పుట్టస్వామి, శివకృష్ణ, రాజుకుమార్, మల్లిఖార్జున్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు సెలవులు ఇవ్వాలి

వినతిపత్రం అందజేసిన ఏఐసిటియు

**ప్రజాపక్షం/కేసముద్రం :** మేడారం జాతరకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న కార్మికులు వెళ్లి వచ్చేలా జాతర జరిగే మూడు రోజులు సెలవులు ఇవ్వాలని కోరుతూ బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సూపర్‌వైజర్ సునీల్‌కు ఏఐసిటియు నాయకులు కంచ వెంకన్న ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. తెలంగాణ లోనే ఎంతో ప్రసిద్ధి చెందిన మేడారం జాతర నిర్వహించే జనవరి 28 నుండి 30 వరకు మార్కెట్‌కు సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సామ వెంకన్న, బోడ వీరన్న నాయక్, సోమారపు యాకన్న, దుగ్గిరాల వెంకన్న, సింగిరెడ్డి కర్ణాకర్, అందె భాస్కర్, ఆంగోతు కృష్ణ, రాజు, శ్రీను, నాగులు పాల్గొన్నారు.

## వనదేవతల సన్నిధిలో భక్త జనసందోహం

**ప్రజాపక్షం/ములుగు :** తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల సన్నిధిలో భక్త జన సందోహంతో కళకళలాడింది. బుధవారం అమ్మవార్లకు ప్రత్యేకమైన రోజు కావడంతో ఉదయం నుండే భక్తులు క్యూలైన్ల ద్వారా వనదేవతల దర్శనం చేసుకోవడం జరిగింది. సుమారుగా 72వేల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారని అధికారులు తెలిపారు.

## సువర్ణలక్ష్మి పండగలో పాల్గొన్న రంజిత్‌రెడ్డి

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలం అప్పలరావుపేటలో ఎస్‌సిల కులదైవం సువర్ణ లక్ష్మి పండగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా పిసిసి మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయాలు, సంస్కృతి మన సమాజానికి బలమైన పునాదులని, ఎస్‌సి వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్ చాహౌన్,అప్పలరావుపేట సర్పంచ్ ఉడుగుల అశోక్, సాయిరెడ్డిపల్లి సర్పంచ్ బండారుపల్లి వినయ్‌కుమారి, ఉప సర్పంచ్ మాలి బిక్షపతి, మాజీ ఎంపిటిసి మచ్చ వీరన్న, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు .

## రోడ్డు భద్రతపై అవగాహన




**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** జనగామ పట్టణంలో విద్యార్థులకు రోడ్డు భద్రత, సైబర్ భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనగామ బస్టాండ్ సమీపంలోని ప్రెస్టన్ జూనియన్ కాలేజి గ్రౌండ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని, వేగం పరిమితిని మించి నడిపితే జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎస్ఐ చెన్న కేశవులు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు, జనగామ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

### జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్‌రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి :** విద్యార్థులు జీవితంలో అత్యంత ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్‌విబి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, మంచి నడవడిని, ప్రవర్తనను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావడానికి మంచి ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. జీవితంలో చిన్న చిన్న తప్పిదాలకు, ఆవేశానికి లోనై కృంగిపకడ, ఆత్మహత్యలకు లోను కాకుండా ధైర్యంగా మంచి మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పలయ్య, ప్రవీణ్ రెడ్డి, రోజా రాణి, రాధ, సురేందర్, శ్రీనివాస్, నరసింహా, సంధ్య, దేవేందర్, విక్రమ్, ఉమాదేవి, శోభ, అరుణ, పాల్గొన్నారు.

# ప్రజల చూపు బిజెపి వైపు

### వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/నర్సంపేట :** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పాలనను చూసి విసుగుత చెందిన ప్రజలందరి చూపు బిజెపి వైపే ఉందని భారతీయ జనతాపార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గ రాడ్ బెండింగ్ సంఘం అధ్యక్షుడు కట్యాల రవి ఆధ్వర్యంలో బిజెపిలోకి 40 కుటుంబాలు చేరగా వారికి పార్టీ కండువాలను గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, ఇంటికి ఒక ఉద్యోగం ఎక్కడికి పోయాయని, మేము ప్రజా పాలన అందిస్తామని 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్సింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, కోమల్ రెడ్డి, మనీష్ గౌడ్, సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులుమహేందర్ రెడ్డి, రామచందర్, యువ మోర్చ జిల్లా జనరల్ సెక్రటరీ అచ్చ దయాకర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ కోమండ్ల సప్తగిరి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లంకొండ శ్రీను, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి రాము, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు నరేష్, అశోక్, రమేష్, యువ మోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, మరియు జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు సమయపాలన పాటించాలి



**ప్రజాపక్షం/సంగెం :** ఉపాధి హామీ కూలీలు నిర్దేశిత సమయానికి పనులకు హాజరుకావాలని గవిచర్ల గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య సూచించారు. గవిచర్ల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఉదయం సమయానికే పని ప్రదేశానికి చేరుకొని, నిబంధనల ప్రకారం ఫోటోలు దిగి మస్టర్ వేయించుకోవాలన్నారు. అప్పుడే చేసిన పనికి సంబంధించిన బిల్లులు సకాలంలో మంజూరవుతాయని తెలిపారు. పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా, తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్, మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, వార్డు సభ్యులు అచ్చ వర్ష, యార పూజిత రఘు, ముప్పు రాధిక రమేష్, బాషిపాక అశోక్, సురేందర్ గౌడ్, మహబూబ్ పాషా, పోషాల కిషోర్, కర్ధూరి చిన్నరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శీలం లింగమూర్తి పాల్గొన్నారు.

# భద్రకాళీ ఆలయాన్ని సందర్శించిన మంత్రి




### పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్దిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సతీమణి మాధురి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి సతీమణికి ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్‌రెడ్డి, ఆలయ ఈఓ రామల సునీత, ఆతయ అధికారి కూచన హరినాథ్ భద్రకాళి శేఖ అయ్య, వేద పండితులు, వేద విద్యార్థులు వేద స్వస్తి మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముం దుగా ఆది శంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మ హా మండపంలో అర్చకులు, వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం భద్రకాళి అమ్మవారికి కనకాంబరాల లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త దంపతులు నార్ల సుగుణ సుబ్రహ్మణ్యేశ్వర రావు, పారిజాతం జయంత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో డిసిపి పూజలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో డిసిపి రాజమహేంద్ర నాయక్ పాల్గొని పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యగారు సాంబమూర్తి శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, దేవాలయంలో లింగాభిషేకం, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను డీసీపీ రాజమహేంద్ర నాయక్ స్వయంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక హారతి సమర్పించారు. ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని డీసీపీ ప్రార్థించారు.



రాజమహేంద్ర నాయక్

## పేద ప్రజలను ఆదుకోవడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం



**ప్రజాపక్షం/రాయపరి :** పేద ప్రజలను ఆదుకోవడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ఎండి జహంగీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారే లక్ష్మి నర్సమ్మ, అంబేద్కర్ కాలనీకి చెందిన పిరణి స్వప్న అనారోగ్యాలతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, వార్డు మెంబర్ గారే కళ్యాణి విష్ణు, గజబెల్లి ప్రసాద్, చందు మల్లేష్, ఎండి అక్బర్, ఎండి యూసఫ్, మచ్చ సత్యం, ఎనగందుల యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బండారి అశోక్, ఐత రవి, ఎండి యాకూబ్, ఐత జంపి, ఉబ్బని మధు, యాకూబ్ పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణంలో ప్రమాదం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలం పనికర గ్రామానికి చెందిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కోల సమ్మయ్య ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన నెక్కొండ మండలంలో కలకలం రేపింది. కోల సాయిలు కుమారుడైన కోల సమ్మయ్య గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. నెక్కొండ పోలీసుల సమాచారం మేరకు కోల సమ్మయ్యకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, స్వగ్రామంలో ఇంటి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఇంటి గోడలకు పైపు ద్వారా నీరు పట్టుచుండగా ప్రమాదవశాత్తు మెట్లపై నుండి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలు కావడంతో తొలుత స్థానికంగా చికిత్స అందించి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 19న మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నెక్కొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమ్మయ్య గ్రామంలో అందరికి ఎంతో సేవ పనిచేస్తుండేవాడని, గతంలో మహిళా సంఘాల సిఎగా కూడా పనిచేశాడని ఇది కాకుండా గ్రామంలో చిన్న చిన్న శుభకార్యాలు చేస్తూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు దేవి నవరాత్రులలో పూజారి కార్యక్రమం చేసే వాడని పెళ్ళిళ్లు సైతం చేసేవాడని పురోహితుడిగా గ్రామంలో మంచి పేరుతో ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు.

## ఫ్రీవిల్ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పాలకుర్తి మండలంలోని శాతాపురం గ్రామంలో ఫ్రీ విల్ సంస్థ ఆధ్వర్యంలో పేదలు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఫ్రీ విల్ సంస్థ వ్యవస్థాపకుడు వినయ్, సంస్థ అడ్వైజర్ బాబు సహకారంతో గ్రామ సర్పంచ్ లోనె శ్రీనివాస్‌లు ఈ కార్యక్రమం చేపట్టారు. చలితో ఇబ్బందులు పడుతున్న వృద్ధులైన 15 మందికి దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు ఫ్రీవిల్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పసులాది యాకయ్య, పవన్ కళ్యాణ్, కృష్ణమూర్తి, కొండయ్య, యాదయ్య, నరేష్, భాస్కర్, నర్సయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

